GOLCONDA TIMES NEWS
# గోల్కొండ టైమ్స్
Regd. by Govt of India
No.UDYAM-TS-20-0003208
www.golcondatimes.com
గురువారం 26, మార్చి 2026
పేజీలు : 03

# ఏప్రిల్ 1 నుంచి చికెన్ షాపులు బంద్

పౌల్ట్రీ కంపెనీల మార్జిన్ విధానాలపై వ్యాపారుల ఆగ్రహం
రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపు
తక్కువ మార్జిన్‌లతో వ్యాపారం కష్టమని యజమానుల ఆవేదన
చికెన్ ధరలు పెరిగినా లాభాలు పెరగలేదని నిరసన
సరఫరా అంతరాయం, ధరల పెరుగుదలకు అవకాశాలు

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణలో చికెన్ వ్యాపార రంగంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పౌల్ట్రీ కంపెనీలు అనుసరిస్తున్న మార్జిన్ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులను ఏప్రిల్ 1 నుంచి బంద్ చేయాలని చికెన్ షాప్ యజమానుల సంఘం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారులు, హోటల్ పరిశ్రమపై ప్రభావం చూపే అవకాశం ఉంది. చికెన్ షాపుల యజమానులు పౌల్ట్రీ కంపెనీలు ఇస్తున్న లాభాల మార్జిన్ సరిపోవడంలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం...

మిగతా 2లో...

RNR Chicken Market

### ఫిరాయింపు ఎమ్మెల్యేలకు
# హైకోర్టు నోటీసులు

క్లీన్‌చిట్ ఇచ్చిన అసెంబ్లీ స్పీకర్‌కూ నోటీసులు
కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు
విచారణ వచ్చే నెల 16కు వాయిదా 03

# నేత కార్మికులను ఆదుకోండి

ఆర్థిక శాఖ మంత్రి భట్టికి కేటీఆర్ విజ్ఞప్తి 03
రూ.38 కోట్ల విద్యుత్ భారం, సర్ ఛార్జీలను మాఫీ చేయండి
నిరంతర విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడాలి

# లోక్ సభ సీట్లు పెరిగితే దక్షిణాది రాష్ట్రాలకు వచ్చిన నష్టమేంటీ..?

కేంద్రమంత్రి బండి సంజయ్
సీఎం రేవంత్‌ది ప్రాంతీయ అసమానతల పేరుతో ప్రజలను విడదీసే కుట్ర

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

సీఎం రేవంత్ రెడ్డి ప్రాంతీయ అసమానతల పేరుతో ప్రజలను విడదీయాలని చూస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తే సీఎం వచ్చిన నష్టమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి మహిళలంటేనే ద్వేషం అన్న కేంద్రమంత్రి అందుకే 50ఏళ్ల పాలనలో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు కాపీలను చింపిన ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలతో అంటకాగుతున్నారని ఆయన విమర్శించారు. ఎన్ని కుట్రలు చేసినా మహిళా రిజర్వేషన్లను అమలు చేసి తీరుతామని బండి సంజయ్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ, పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచితే దక్షిణాదికి జరిగే నష్టమేంటని బండి సంజయ్ నిలదీశారు. ప్రతి రాష్ట్రంలోనూ 50 శాతం సీట్లను పెంచితే అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. ఇంకెన్నాళ్లు...

మిగతా 2లో...

### తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు..
కేంద్ర మంత్రి బండి సంజయ్ 02

### రాష్ట్రంలో సరిపడా
# ఇంధన నిలువలు
## పెట్రోల్, డీజిల్‌తో పాటు కొరత లేదు

ఏ ఒక్కరూ గందరగోళంలో పడకండి | వదంతులతో ఆందోళన చెందకండి | మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్,ఎల్.పి.జి కొరత ఉత్పన్నమయ్యే ప్రసక్తేలేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానంగా హైదరాబాద్ లో డీజిల్,పెట్రోల్ బంక్ ల వద్ద పెద్ద ఎత్తున ఉన్న క్యూలను చూసి పెట్రోల్, డీజిల్, ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇంధన వనరులతో పాటు ఎల్.పి.జి కొరత అంటూ వస్తున్న వదంతులతో ప్రజాలేవరు గందరగోళంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు. ఈ మేరకు రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తో కలసి ఆయన మీడియాతో ముచ్చటించారు. రానున్న మూడు నెలలకు సరిపడా నిల్వలు ఉన్నాయని జరుగుతున్న వదంతులతో ఏ ఒక్కరూ అయోమయంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలు ఇంధన సరఫరాలను గణనీయంగా పెంచాయని ఆయన పేర్కొన్నారు. డిమాండ్ నీ మించి సరఫరా కొనసాగుతోందని, ఈ రోజు 17,246 కిలో లీటర్ల డిమాండ్ ఉండగా 17,898 కిలోలీటర్ల సరఫరా జరగడమే ఇందుకు నిదర్శనమన్నారు.అంటే 652 కిలో లీటర్ల అదనపు నిల్వ మిగిలిందన్నారు. దీనికి తోడు అదనంగా 16,000 కిలోలీటర్ల ఇంధనం నిల్వ ఉంచడంతో పాటు 1,200 అదనపు ట్యాంకర్లను వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. వినియోగదారులు గందరగోళంలో పడి పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేయడంతో రోజువారి డిమాండ్ ఒక్కసారిగా..

మిగతా 2లో...

# అసెంబ్లీ నిర్వహణపై తీవ్ర విమర్శలు
ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని బీఆర్ఎస్ నిరసన

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

ఆరు గ్యారెంటీలు అమలు కాలేదనే కారణంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చెవుల్లో పూలు పెట్టుకుని నిరసన తెలిపినట్లు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీష్‌రావు తెలిపారు. గ్యారెంటీలు అమలు చేసి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించేవాళ్లమని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను మరో వారం రోజులు పొడిగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరగాలంటే అదనపు సమయం అవసరమని అన్నారు. అసెంబ్లీ

మిగతా 2లో...

# ఎవరో ఎందుకూ..? దమ్ముంటే నువ్వే పోటీ చేయ్

సీఎం రేవంత్ కు మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్
ఎవరు పోటీ చేసినా నాపైనే సిద్ధిపేట ప్రజల ఆశీర్వాదం
రెండో సారి సీఎం.. రేవంత్ కల

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ చేశారు. తనను ఓడించిన వారికి మంత్రి పదవి ఇస్తామని చెప్పిన సీఎం వారిని వీరిని రంగంలో దింపకుండా ఆయనే స్వయంగా తనతో తలపడాలని ఛాలెంజ్ చేశారు. ఎవరు పోటీ చేసినా సిద్దిపేట ప్రజల ఆశీర్వాదం తనపైనే ఉంటుందన్నారు. బుధవారం అసెంబ్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన రేవంత్ రెడ్డి మళ్లీ తాను సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని చెప్పారు. కానీ ఆయన తల్లకిందులుగా తపస్సు చేసినా అది సాధ్యం కాదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్

మిగతా 2లో...

# పేదల సంక్షేమ చర్చకు ప్రతిపక్షం పరారు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎన్ని కోట్లయినా ఇస్తాం
- వారం వారం బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం సిద్ధం

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

రాష్ట్రంలోని పేదల సంక్షేమం గురించి అసెంబ్లీలో వినడానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులకు మనసు లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. అందుకే బడ్జెట్ సమాధానం వినకుండా సభ నుంచి పారిపోయారని విమర్శించారు. బుధవారం అసెంబ్లీలో 'ప్రశ్నోత్తరాల సమయం'లో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. "బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి నిధులు తగ్గించామంటూ విపక్షాలు మాట్లాడడం సరికాదన్నారు. గత బడ్జెట్‌లోనే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ఏకంగా రూ.22,500 కోట్లు కేటాయించినట్లు వివరించారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందుకోసం నియోజకవర్గాల వారీగా సభలు నిర్వహించి పారదర్శకంగా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. హౌసింగ్ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారని భట్టి తెలిపారు. పనులు వేగవంతం చేసేందుకు గతంలో లాగా నెలల తరబడి వేచి చూడకుండా, వారానికోసారి బిల్లులు చెల్లించేలా నిక్కచ్చిగా ఆదేశాలు జారీ చేశామన్నారు. "ఇల్లు కట్టండి.. బిల్లు తీసుకోండి" అనే నినాదంతో లబ్ధిదారులకు వెన్నుదన్నుగా..

మిగతా 2లో...

### 99 రోజల ప్రణాళికలో
# 2బిహెచ్‌కె కేటాయింపులు

త్వరలో 1.12 లక్షల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు
జూన్ నాటికి మరో లక్ష ఇండ్లు పూర్తి
పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లకు కార్యాచరణ
అసెంబ్లీలో రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక–99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అసంపూర్తిగా ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ఇండ్లను అర్హులైన నిరుపేదలకు..

మిగతా 2లో...

### ఇప్ప పువ్వు సారా తయారీకి
# ప్రత్యేక కార్పొరేషన్

- ఇప్పపువ్వు ఉత్పత్తుల ఎగుమతులతో రాష్ట్రానికి భారీగా ఆదాయం
- అసెంబ్లీలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

02

# సంఘాల బలోపేతానికి కృషి

- మత్స్యకారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం
- టీజీఎఫ్‌సీఓ ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్

02

### సోనియా గాంధీకి అస్వస్థత
ఆస్పత్రిలో చేరిక 02

# మరింత విస్తరించే దిశగా ఆర్టీసీ చర్యలు

హైదరాబాద్‌తో పాటు గ్రామాల్లోకి కనెక్టివిటీ పెంపు
ఆర్టీసీ బస్ స్టేషన్‌లు మౌలిక సదుపాయాలు,
కొత్త రూట్‌లు, కొత్త బస్సుల పై ముఖాముఖి

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

మహాలక్ష్మీ పథకం తో పెరుగుతున్న రద్దీ తో ఆర్టీసీ మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకుంది. ఇందుకోసం మూడు రోజుల పాటు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో అసెంబ్లీ కమిటీ హాల్ –1 లో ఉమ్మడి జిల్లాల వారిగా ఇంచార్జి మంత్రి, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలతో, ఆర్టీసీ ఎండీ ఈడి లు, ఆర్ఎం లు ఉన్నతాధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. మూడు రోజుల పాటు జరుగుతున్న సమావేశంలో తొలి రోజు ఉమ్మడి నల్గొండ , మెదక్ , రంగారెడ్డి , గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల ప్రజా ప్రతినిధులు వారి నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలపై ఆర్టీసీ అధికారుల సమక్షంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలు ఆర్టీసీ అధికారులు నివేదిక రూపొందిస్తున్నారు.

నల్గొండ జిల్లా నుండి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బాలు నాయక్ , జయవీర్‌రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతుందని, ప్రపంచంలోనే ఆర్టీసీకి గొప్ప చరిత్ర ఉందని కొనియాడారు. రాష్ట్రంలో అవసరమైన నూతన బస్సుల కొనుగోలు ,కొత్త రూట్ లలో బస్సులు నడపడం, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం పై మంత్రి పొన్నం ప్రభాకర్‌కి అండగా ఉంటామని తెలిపారు. కోదాడ, హుజూర్ నగర్ బస్ స్టేషన్ ల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సూచించారు. నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి గుర్రంగూడలో నైట్ హాల్ట్ బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని , మిర్యాలగూడా హాలియా, మైసంపల్లి మధ్య అదనపు బస్సులు నడపాలని కోరారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శ్యామల్ తుంగతుర్తికి చుట్టు 50 కిలోమీటర్ల దూరంలో ఆర్టీసీ బస్సు డిపో లేదని తమకు డిపో మంజూరు చేయాలని కోరగా ప్రస్తుతం కొత్త డిపోల ప్రస్తావన లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సూర్యాపేట, హనుమకొండ, యాదగిరి గుట్ట బస్సులు మోత్కూరు, తుంగతుర్తిలో ఆగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్నారం మేజర్ గ్రామ పంచాయతీ నైట్ హాల్ట్ బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. హైవే ల వద్ద మేజర్ గ్రామ పంచాయతీలపై బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ఎస్డీఎఫ్ ఫండ్స్ నుంచి నిర్మిస్తే తాము మరిన్ని కొత్త బస్సులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో మదీరా, కొత్తగూడెం ,ఖమ్మం బస్సులు నకిరేకల్ పట్టణం గుండా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. వెంటనే రూట్ సర్వే నిర్వహించి బస్సులు పట్టణం గుండా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. హయత్ నగర్ నుండి పల్లె వెలుగు చిట్యాల వరకు వేయాలని కోరారు. నియోజకవర్గంలో కొత్త రూట్లలో బస్సులు నడిపించాలని సూచించారు. దేవరకొండలో...

మిగతా 2లో...

# రాష్ట్రంలో సరిపడా ఇంధన నిలువలు

**మొదటి పేజీ తరువాయి..**

25% పెరిగినా రోజువారీ సరఫరాలో సగటున పోల్చిచూసినపుడు కుడా ఎక్కడా అంతరాయం కలుగ కుండా అదనంగా 22% అందుబాటులో ఇంధన వనరులు నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే కొన్ని పెట్రోలు బంక్ లకు నిర్ణిత సమయానికి ట్యాంకర్లు చెరుకోక పోవడంతో ఆయా బంక్ లలో నో–స్టాక్ బోర్డులు వెలుస్తున్నాయన్నారు. వాస్తవంగా మాత్రం ఎంత మాత్రం కొరత లేదని ఆయన పునరుద్ఘాటించారు. అదే సమయంలో షికార్లు చేస్తున్న పుకార్లను నమ్మి వినియోగదారులు కంటైనర్లలో, డబ్బాలలో పెట్రోల్, డీజిల్ ని తీసుకెళ్లడం పూర్తిగా చట్టవ్యతిరేకమైన చర్య అని అంతకుమించి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.

పెట్రోలియం నిలువలు రానున్న 65 రోజులకు సరిపడా ఉన్నాయని, సరఫరాలో ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా ఉండేలా నిరంతరం కొనసాగేందుకు వీలుగా ఓజీసీ లైన్ ను విస్తరించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర రాజధానిలో 596 పెట్రోల్ బంక్ లు నిరంతరాయంగా పని చేస్తున్నాయని,హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలో ఎక్కడ కుడా కొరత లేదని, అహ్మదాబాద్, సూరత్, బెంగుళూరు, ధారవాడ, బెల్గాం వంటి నగరాలలో కూడ ఇదే పరిస్థితి ఉత్పన్నమయ్యాయన్నారు. ఎల్.పి.జి విషయంలో ఎటువంటి కొరత లేదని,కాకపోతే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంతమేర సమస్య ఉన్నట్లు గుర్తించమన్నారు. అక్రమంగా వినియోగిస్తున్న 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. పెట్రోల్,డీజిల్ గృహ వినియోగదారులకు అవసరమైన ఎల్.పి.జి సమృద్ధిగా అందుబాటులో ఉందని,ప్రజలేవరు అయోమయానికి గురి కావొద్దని,వదంతులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మొద్దని రాష్ట్ర ప్రజలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

సరఫరా ఆగలేదు :తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్

రాష్ట్రంలో ఇంధన కొరత ఏ మాత్రం లేదని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రకటించింది. కొరత ఉందనే పుకార్లతో ప్రజలు అనవసరంగా బంకుల వద్ద క్యూ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం హెచ్ పీ సీఎల్,, ఇండియన్ ఆయిల్, బీపీసీఎల్ వంటి కంపెనీల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని బుధవారం ప్రకటనలో తెలిపింది. సరఫరా గొలుసు ఎక్కడా ఆగలేదన్న అసోసియేషన్.. కొరత భయంతో ప్రజలు ఒక్కసారిగా కొనుగోలు చేయడంతో సాధారణం కంటే 2.5 నుండి 3 రెట్లు విక్రయాలు పెరిగాయన్నారు. ఫలితంగా కొన్ని బంకుల్లో తాత్కాలికంగా స్టాక్ అయిపోవచ్చని అభిప్రాయపడింది. అంతే తప్ప ఎక్కడా కొరత లేదన్నారు. పెట్రోల్ లేదా డీజిల్‌ను డబ్బాల్లో, క్యాన్లలో నింపి నిల్వ చేయడం పెస్కో నిబంధనలకు విరుద్ధమని తెలిపింది. ఇది చాలా ప్రమాదకరమనీ అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చని హెచ్చరించింది. ప్రజలు తమకు అవసరమైనంత మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, అనవసరంగా నిల్వ చేయవద్దని అసోసియేషన్ కోరింది.

### ఇప్ప పువ్వు సారా తయారీకి

## ప్రత్యేక కార్పొరేషన్

### ఇప్పపువ్వు ఉత్పత్తుల ఎగుమతులతో

### రాష్ట్రానికి భారీగా ఆదాయం

### అసెంబ్లీలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణలోని ఆదివాసీలు, ఎస్టీ సోదరులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్ప పువ్వు సారా తయారీకి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులను దేశ విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతుందని వివరించారు. గిరిజనులకు మెరుగైన ఉపాధి లభిస్తుందని అన్నారు. బ్రిటిష్ కాలంలో విధించిన పాత నిబంధనలను పక్కన పెట్టి, ఆధునిక పద్ధతుల్లో ఇప్ప ఉత్పత్తులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఆయన మాట్లాడారు. ఇప్ప చెట్టుకు 5వేల ఏండ్ల చరిత్ర ఉందన్న ఆయన దాని ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. ఇప్ప పువ్వు వినియోగం, దాని ద్వారా గిరిజనులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో విక్రయిస్తున్న చీప్ లిక్కర్ తో ప్రజల ఆరోగ్యం పాడవుతోందన్నారు. తన నియోజకవర్గ పరిధిలోని తాండాల ప్రజలు గతంలో ఇప్ప పూల సారా తాగి వంద ఏళ్ల వరకు ఆరోగ్యంగా జీవించారని ఆయన గుర్తు చేశారు. ఇప్ప పువ్వును టీలో కలిపి తీసుకోవడంతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని ఆయన వెల్లడించారు.

### లోక్ సభ సీట్లు పెరిగితే

## దక్షిణాది రాష్ట్రాలకు వచ్చిన నష్టమేంటీ..?

**మొదటి పేజీ తరువాయి...**

ప్రాంతీయ అసమానతల పేరు చెప్పి చలి కాచుకుంటారని ప్రశ్నించారు. మీలో దేశభక్తి, జాతీయవాదం మచ్చుకైనా కన్పించవా అని ధ్వజమెత్తారు. దేశాన్ని విభజించే రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటమి ఓడిపోతుందనే వణుకు సీఎంలో మొదలైందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా అక్కడ కాంగ్రెస్ పాచికలు పారడం లేదని అర్థమైందని, అందుకే దక్షిణాదికి అన్యాయం అంటూ కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. త్వరలోనే తమిళనాడు, కేరళ ప్రజలు కాంగ్రెస్ భాగస్వామ్య పక్షాలకు కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

**పెట్రోల్, డీజిల్ కొరత లేదు..**

తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని, 'సోషల్ మీడియా వదంతులను నమ్మకండి. పెట్రోలు, డీజిల్ కొరత లేనేలేదు' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. 'ఆయిల్ సంస్థల వద్ద అవసరానికి సరిపడ పెట్రోలు, డీజిల్ నిల్వలున్నాయని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. ఆయిల్ సరఫరాలోనూ ఇబ్బందుల్లేవు. పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది' అని వివరించారు. మోదీ ప్రభుత్వం ఆయిల్ నిల్వలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని చెప్పారు. వదంతులు నమ్మి అవసరానికి మించి పెట్రోలు కొనడంవల్ల కృత్రిమ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న వదంతులు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని.. కొరత రాకుండా కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. వాహనదారులు రోజువారీ అవసరాలకు తగ్గట్లుగానే క్రమశిక్షణతో పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని కోరారు.

# మరింత విస్తరించే దిశగా ఆర్టీసీ చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్న పాత బస్ డిపోను పునర్నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. విద్యార్థులకు స్కూల్ కాలేజీల సమయంలో బస్సులు పెంచాలని కోరారు. భువనగిరి నియోజకవర్గంలో కొండమడు వద్ద బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భువనగిరి బస్ స్టేషన్‌లో గతంలో సాయంత్రం రద్దీగా ఉండేదని ఆరు సిటీ బస్సులు వేయడం వల్ల రద్దీ తగ్గిందని మరిన్ని బస్సులు కావాలని కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లా నారాయణఖేడ్‌లో ఇప్పటికే కొత్త బస్సులు వచ్చాయని నారాయణఖేడ్ , పెద్ద శంకరంపేటలో బస్ స్టేషన్‌ల అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి కోరారు. పెద్ద శంకరంపేట లో బస్ స్టేషన్ నుంచి బస్సులు నడిపించాలని సూచించారు. రంగారెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ నుంచి కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్టలో రాష్ట్రం నలుమూలల నుండి ఆర్టిసి బస్సులు అక్కడికి వస్తాయని పార్కింగ్‌కి ఇబ్బంది ఉందని తెలిపారు. హెచ్ఎండీఏ స్థలాన్ని ఉపయోగించుకొని పార్టీ స్థలం తాత్కాలిక బస్ స్టేషన్ నిర్మించుకుంటే అన్ని విధాలుగా బాగుంటుందని ఎమ్మెల్యే వివేకానంద సూచించారు. కుత్బుల్లాపూర్, దుండిగల్, గండిమైసమ్మ, బాచుపల్లి నిజాంపేట్ ప్రాంతాల్లోని 2 బెడ్ రూమ్ కాలనీల వద్ద అత్యధిక రద్దీ ఉందని అక్కడ అదనపు బస్సులు నడపాలని కోరారు. మల్కాజ్గిరి లో రోజువారి కూలీల అధికంగా ఉన్నారని వారికి సరిపడ పర్సనల్ పాలని మచ్చ బొల్లారం – చార్మినార్, మచ్చ బొల్లారం – ఈసీఎల్, మౌలాలి, ఆర్టీసీ కాలనీ ఈసీఎల్, సికింద్రాబాద్ కొత్త రూట్లో బస్సులు నడపాలని సూచించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉన్న అతి పెద్ద బస్టాండ్ జీబీఎస్ బస్ స్టేషన్ ఆధునిక మోడల్ బస్టాండ్‌గా నిర్మించాలని ఉత్తర తెలంగాణకు వెళ్లే కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ బస్సు ఎక్కడ నుండి నడుస్తాయని మిమ్మల్ని గణేష్ సూచించారు. బస్ స్టేషన్ ఆధునికరణకు అవసరమైన స్థలాన్ని కంటోన్మెంట్ బోర్డు నుండి తీసుకోవాలని సూచించారు. అన్నానగర్, తాడ్ బండ్, బాలం రాయి ,బోయిన్పల్లి తూట్లలో అదనకు బస్సులు నడపాలని కోరారు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి ఎర్రగడ్డ , బోరబండ నుండి పటాన్చెరువు వివిధ ప్రాంతాలకు ప్రధానమంత్రి బస్సు నడపాలని కోరారు. హైదరాబాద్ కొత్త కాలనీకు కనెక్టివిటీ పెంచాలని విద్యా సంస్థలకు వెళ్ళే రూట్ లలో ఉదయం సాయంత్రం వేళ బస్సులు పెంచాలని కోరారు. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై ఆర్టీసీ అధికారులు నోట్ చేసుకొని నివేదిక రూపొందించనున్నారు. సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. సమావేశంలో ఉమ్మడి నల్గొండ, మెదక్ , రంగారెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడిలు, ఆర్ఎంలు, ఇతర ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీకి అస్వస్థత

### ఆస్పత్రిలో చేరిక

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను నిన్న సాయంత్రం ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. వాతావరణ మార్పుల కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో పాటు ఛాతీలో అసౌకర్యంగా అనిపించడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. సోనియా గాంధీ (79) వెంట ఆమె కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఉన్నారు. ప్రత్యేక వైద్య బృందం సోనియా ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఆమెకు వైద్యుల బృందం చికిత్స అందిస్తోందని, ఆందోళన చెందాల్సినంత తీవ్రమైన సమస్య ఏమీ లేదని సమాచారం. సోనియా గత కొంత కాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది జనవరిలో కూడా ఆమె ఇదే సమస్యతో గంగారామ్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ప్రస్తుతానికి సోనియాను వైద్యులు అబ్జర్వేషన్‌లో ఉంచారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వర్గాలు అధికారికంగా హెల్త్ బులెటిన్ విడుదల చేయాల్సి ఉంది.

## సంఘాల బలోపేతానికి కృషి

### మత్స్యకారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం

### టీజీఎఫ్‌సీఓ ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని టీజీఎఫ్‌సీఓ ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని గంగాపుత్ర సంఘం, సబ్జీమండిలో ఐదు సొసైటీలకు చెందిన 280 మంది సభ్యులకు “మత్స్యకారుల కోసం సుస్థిర జీవనోపాధి కార్యక్రమం” పై ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాల బలోపేతానికి ఆర్థిక చేయుతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో అనేక అంశాలపై సంబంధిత శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఛైర్మన్ శిక్షణా మాన్యువల్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్‌ఓ డాక్టర్ రజిని, సొసైటీ సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత

**గోల్కొండ టైమ్స్, నారాయణపేట :**

నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా కొండా శ్వేతా సత్య యాదవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకంటే ముందు చైర్పర్సన్ కొత్త ఛాంబర్ ను శివానంద్ పురోహిత్ పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం రిజిస్టర్ పై సంతకాలు చేసి బాధ్యతలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ మంజుల రాఘవేందర్ రెడ్డి కమిషనర్ నరసయ్య , బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ , బిజెపి నాయకులు రతన్ పాండు రెడ్డి, కౌన్సిలర్లతోపాటు మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.

**చైర్ పర్సన్ ను అభినందించిన కుంభం...**

మున్సిపల్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల రాఘవేందర్ రెడ్డిలను నారాయణపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి అభినందించారు. పాలన సజావుగా సాగి నారాయణపేట అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని ఆయన వారికి సూచించారు.

### పేదల సంక్షేమ చర్చకు

## ప్రతిపక్షం పరారు

**మొదటి పేజీ తరువాయి...**

నిలుస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండకూడదన్నదే తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న ఉన్నత లక్ష్యంతోనే భారీగా నిధులు కేటాయించామన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదల కోసం వెనకడుగు వేయలేదనీ ఇంతటి సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి, విమర్శలు చేయడం సమంజసం కాదని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం కావాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. ఇప్పటివరకు లబ్ధిదారులకు చెల్లించిన బిల్లులు రూ.5వేల కోట్లు దాటలేదని, ఎమ్మెల్యేలందరూ తమ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇళ్ల నిర్మాణం ఎంత వేగంగా జరిగితే, అంత త్వరగా నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు.

### బీఆర్ఎస్ హయాంలోనే

## జీవో నెం.3 రద్దు

### అసెంబ్లీలో మంత్రి సీతక్క విమర్శలు

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్ :**

అసెంబ్లీలో మంత్రి సీతక్క బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ సభ్యుడు అనిల్ జాదవ్ సభను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు ఉద్యోగాలు కేటాయించే జీవో నెం.3 బీఆర్ఎస్ హయాంలోనే రద్దయిందని తెలిపారు. కోర్టుల్లో సరైన వాదనలు వినిపించకపోవడం వల్ల ఆదివాసీలకు నష్టం జరిగిందన్నారు. అలాగే ఐటీడీఏలను బలహీనపరిచిందీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనులకు న్యాయం చేస్తోందని స్పష్టం చేశారు. అటవీ హక్కుల చట్టం, జీవో నెం.3 కాంగ్రెస్ ప్రభుత్వాలే తీసుకొచ్చాయని పేర్కొన్నారు. సభను తప్పుదోవ పట్టించవద్దని బీఆర్ఎస్ సభ్యులకు సూచించారు.

R R Chicken Market

### ఏప్రిల్ 1 నుంచి

## చికెన్ షాపులు బంద్

**మొదటి పేజీ తరువాయి...**

చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఖర్చులు గణనీయంగా పెరిగినా, కంపెనీలు ఇవ్వాల్సిన మార్జిన్ పెంచకపోవడంతో వ్యాపారం కొనసాగించడం కష్టమవుతోందని వారు అంటున్నారు. చిన్న, మధ్య తరహా వ్యాపారులు ముఖ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. ఇటీవలి కాలంలో మార్కెట్‌లో చికెన్ ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే ఆ పెరుగుదల వ్యాపారుల లాభాల్లో ప్రతిఫలించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారులకు అధిక ధరలకు చికెన్ అమ్మాల్సి వస్తున్నప్పటికీ, తాము పొందుతున్న కమిషన్ మాత్రం అదే స్థాయిలో ఉండిపోవడం అన్యాయమని యజమానులు ఆరోపిస్తున్నారు. అదనంగా కోళ్ల పెంపకం, ఫీడ్ ధరలు, రవాణా ఖర్చులు పెరగడం వల్ల మొత్తం వ్యాపార వ్యయం పెరిగిందని, ఈ భారాన్ని పౌల్ట్రీ కంపెనీలు తమపై మోపుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వ్యాపారం పూర్తిగా నష్టాల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే వ్యాపారులు నిరసనలు చేపడుతున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే నిరవధికంగా షాపులు మూసివేస్తామని స్పష్టం చేస్తున్నారు. చికెన్ షాపులు బంద్ అయితే రాష్ట్రంలో సరఫరా అంతరాయం ఏర్పడి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హోటళ్లు, రెస్టారెంట్లు, సామాన్య వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి తలెత్తవచ్చు. వ్యాపారులు తమ డిమాండ్లపై ప్రభుత్వం జోక్యం చేసుకుని పౌల్ట్రీ కంపెనీలతో చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం కనుగొనాలని కోరుతున్నారు. మార్జిన్ పెంపు వరకు తమ ఆందోళన కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

# 99 రోజుల ప్రణాళికలో 2బిహెచ్‌కె కేటాయింపులు

**మొదటి పేజీ తరువాయి...**

కేటాయిస్తామని రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శాసనసభ సమావేశాల్లో బుధవారం సుమారు 22 మంది శాసనసభ్యులు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇళ్ల తదితరల అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సుదీర్ఘ వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా త్వరలో ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. సభ్యులు తమ దృష్టికి తెచ్చిన అంశాలతో పాటు మిగిలిన నియోజకవర్గాల్లోని ఇందిరమ్మ ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు కొద్ది రోజుల్లో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. వీటి ద్వారా వచ్చే ప్రశ్నలకు 24 గంటల్లోగా సమాధానం చెప్పడంతో పాటు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**మూడు దశల్లో సమస్యల పరిష్కారం...**

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మూడు విభాగాలుగా సమస్యలను విభజించి పరిష్కరించడానికి చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రెండు లక్షల పైచిలుకు ఇండ్లను మంజూరు చేసి హైదరాబాద్ ప్రాంతానికి లక్ష ఇండ్లను కేటాయించిందన్నారు. వీటిలో 78,861 ఇండ్లు పూర్తయినా మౌలిక సదుపాయాలకు నోచుకోలేదని వివరించారు. 21, 838 ఇండ్లు కేవలం పునాదులకే పరిమితమయ్యాయని తెలిపారు.జిహెచ్ఎంసీ పరిధిలో 26 కాలనీలు అసంపూర్తిగా ఉండిపోయాయని, తాము కొత్తగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఇండ్లు మంజూరు చేశామని వివరించారు. రూ. 738 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. తాము ఎటువంటి భేషజాలకు పోకుండా గతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన 92వేల ఇళ్లలో 62వేల ఇళ్లు పూర్తి చేశామని చెప్పారు. 2023 ఎన్నికలకు ముందు నాటి ప్రభుత్వం 23,500 ఇండ్లను కేటాయించిందని అయితే నగరంలో వృత్తి వ్యాపారాలు చేసుకునే వారు సమారు 20–30 కిలోమీటర్ల దూరంలో కేటాయించిన ఇండ్లలోకి రాలేదని ఫలితంగా 12వేలకు పైగా ఇండ్లు ఖాళీగా ఉండిపోయాయని వివరించారు. దీనిపై ఉన్నతాధికారులు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మూడు సార్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించామన్నారు. లబ్దిదారులకు మరో అవకాశాన్ని కల్పిస్తూ రెండు నెలల్లోగా వీటిలో గృహప్రవేశాలు చేయాలని నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఒకవేళ వారు రాలేక పోతే సుమారు 5–10 కిలోమీటర్ల పరిధిలో ఉండే అర్హులైన పేదలకు కేటాయించేందుకు నిర్యించామని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక–99 రోజుల కార్యక్రమంలో భాగంగా కొత్త కేటాయింపులు పూర్తి చేస్తామని సభకు తెలిపారు.

2017లో చేపట్టిన కాలనీలకు మౌలిక సదుపాయాలకు సంబంధించి గతంలో రూపొందించిన ఎస్టిమేషన్లు రద్దుచేస్తూ జీవో ఇచ్చామని, అదేవిధంగా జర్నలిస్టుల కాలనీలకు కూడా మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 80 కాలనీలకు మౌలిక సదుపాయాల కోసం రూ. 784 కోట్లు మంజూరు చేశామని, వీటిలో సుమారు రూ. 432 కోట్లు ఖర్చు చేశామని ,మిగిలిన మొత్తంతో పాటు మరో రూ. 270 కోట్ల వరకు అవసరం ఉంటుందని భావిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో తొలివిడత 4.50 లక్షల ఇండ్లు మంజూరు చేస్తూ ప్రత్యేకంగా చెంచులకు, ఐటిడిఏ పరిధిలో గిరిజనులకు 12వేల ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వివిధ కాలనీల్లో షాపులకు సంబంధించి లీజుకు ఇస్తే వారు సక్రమంగా అద్దెలు చెల్లించడం లేదని, పైగా కోర్టులకు వెళ్తున్నందన అద్దెలు వసూలు కావడం లేదని ఈ పరిస్థితుల్లో సదరు షాపులను బహిరంగ వేలంలో విక్రయించి వచ్చిన డబ్బును ఆయా కాలనీ కమిటీ, ప్రభుత్వం పేరిట జమచేసి వాటిపై వచ్చే వడ్డీతో విద్యుత్, లిఫ్ట్ తదితర అవసరాలకు ఖర్చు చేసేలా ప్రతిపాదించామని తెలిపారు.

గతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, ఇంతవరకు కేటాయించని ఇండ్లకు సంబంధించి పాత కాంట్రాక్టర్లు అప్పటి రేటుకు సమ్మతిస్తే వారికి పనులు అప్పగిస్తామని తెలిపారు. ఈ 99 రోజులు ప్రణాళికా కార్యక్రమంలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేస్తామని , గతంలో నిర్మాణాలు చేపట్టి ఆపివేసిన లబ్దిదారులకు మిగిలిన నిర్మాణాలకు గాను నిధులు విడుదల చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల కమిటీలకు గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షునిగా ఉంటారని, ఆయన ఆధ్వర్యంలోని కమిటీ నిరుపేదలను ఎంపిక చేస్తే కలెక్టర్ పరిశీలన, అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదంతో కేటాయింపులు జరుగుతాయని, రానున్న కాలంలో ఈ కమి టీల్లో ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం కల్పించేలా పరిశీలిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ఈ మార్చి 31నాటికి సుమారు లక్షా 12వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తయి గృహప్రవేశా లు జరుగను న్నాయని, వచ్చే జూన్ నాటికి మరో లక్ష ఇండ్ల నిర్మాణం పూర్తవుతుందని మంత్రి పొంగులేటి ప్రకటించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. గతంలో గృహలక్ష్మి పథకం కింద ప్రారంభించి అసంపూర్తిగా ఆగిపోయిన ఇండ్లకు నిధులు ఇస్తామని దీనిపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవలసి ఉందని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి గాను ఇప్పటికే 14–15 స్థలాలను గుర్తించామని , ఆయా ప్రాంతాలలోని నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని , రాష్ట్రంలోని ఇతర ముఖ్యపట్టణాల్లోనూ ఇదే పద్ధతిని అమలు చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# అసెంబ్లీ నిర్వహణపై తీవ్ర విమర్శలు

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహణ తీరు సంతృప్తికరంగా లేదని హరీష్ రావు విమర్శించారు. ఈరోజు రెండు ముఖ్యమైన ప్రశ్నలను చర్చకు తీసుకురాలేదని ఆరోపించారు. కే టీ రామారావు అడిగిన ఉద్యోగాల నోటిఫికేషన్లపై ప్రశ్నకు ప్రభుత్వం 16 నోటిఫికేషన్లు, 16,978 ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 50,785 మందికి నియామక పత్రాలు ఇచ్చామని, వాటినే ప్రస్తుత ప్రభుత్వం తమ విజయంగా చూపించుకుంటోందని విమర్శించారు. నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆరోపించారు. వెల్ఫేర్ బోర్డులు, కార్పొరేషన్లపై స్పష్టత కోరగా, 33 కార్పొరేషన్లలో కేవలం 16కి మాత్రమే కార్యాలయాలు ఉన్నాయని ప్రభుత్వం తెలిపిందని అన్నారు. వివిధ వర్గాలకు కేటాయించిన నిధుల వినియోగంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

రజక ఫెడరేషన్‌కు రూ.386 కోట్లు కేటాయించి, కేవలం రూ.1 కోటి మాత్రమే ఖర్చు నాయి బ్రాహ్మణులకు రూ.280 కోట్లు కేటాయించి, రూ.30 లక్షల వ్యయం మున్నూరు కాపులకు రూ.100 కోట్లు కేటాయించినా, ఖర్చు శూన్యమన్నారు. కృష్ణ బలిజ (పూసల), ఆర్యవైశ్యలకు కేటాయించిన నిధులు కూడా వినియోగం కాలేదన్నారు. అలాగే బీసీ కార్పొరేషన్‌కు రూ.1,370 కోట్లు కేటాయించి రూ.6 కోట్లు, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.2,730 కోట్లు కేటాయించి రూ.52 కోట్లు, ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.5,403 కోట్లు కేటాయించి రూ.74 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు ప్రభుత్వం చెప్పిందని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల నిధుల్లో 98 శాతం పక్కదారి పట్టించారని, కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు.

అసెంబ్లీ నడిపించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సభా నియమాలను తుంగలో తొక్కుతోందని మండిపడ్డారు. విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు చెక్కులు ఇవ్వడానికి సభను మూడు గంటలు వాయిదా వేయడం, జీరో అవర్ నిర్వహణలో నిర్లక్ష్యం చూపించడం వంటి అంశాలను ప్రస్తావించారు. ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన అసెంబ్లీ సక్రమంగా నడవడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ, తిరిగి ఆయన ముఖ్యమంత్రి కాలేరని వ్యాఖ్యానించారు.

ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కె. చంద్రశేఖర్ రావు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. దక్షిణ భారతానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తక్కువగా వస్తున్నాయని పేర్కొంటూ, డిలిమిటేషన్‌కు స్వాగతం పలికారు. నియోజకవర్గాలు పెరగడం బీఆర్ఎస్‌కు అనుకూలమని అన్నారు. సమయం వచ్చినప్పుడు బీఆర్ఎస్ గోల్ కొడుతుందని, తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. సిద్దిపేటకు రావాలంటే ముఖ్యమంత్రి రావచ్చని సవాల్ విసిరారు.

### ఎవరో ఎందుకూ..? దమ్ముంటే నువ్వే పోటీ చేయ్

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఆయన రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఎప్పుడు, ఎలా గోల్ కొట్టాలో తమకు బాగా తెలుసన్నారు. సమయం వచ్చినప్పుడు తమ సత్తా చాటుతామని హరీష్ రావు హెచ్చరించారు. . రేవంత్‌రెడ్డికి ఇదే ఆఖరి టర్మ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమనీ కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు రైతులను కూడా రేవంత్ రెడ్డి మోసం చేశారని ధ్వజమెత్తారు. హామీలను అమలు చేయడంలో విఫలమైన రేవంత్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. పునర్విభజనతో బీఆర్ఎస్ పార్టీకే మేలు జరుగుతుందని విశ్లేషించారు. అయితే.. కుటుంబ నియంత్రణను పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థికంగా, రాజకీయంగా నష్టం జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరుతారనే ప్రచారంపై స్పందిస్తూ.. ఆయన వస్తారో లేదో చూడటమే బాగుంటుంది, ఇప్పుడే చెప్పడం కంటే వేచి చూడటం ఉత్తమం అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# అశోకుడి ధర్మరాజ్య స్థాపనకై విశారదన్ మహారాజ్ పోరాటం

విశ్వ మానవాళి చరిత్రలో నాటి ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక సమాజం వరకు రాజ్య పాలకుడు అంటే ఎలా ఉండాలో ఏ విధంగా పరిపాలన చేయాలో అందుకు సంపూర్ణమైన అర్హత గల ఏకైక గొప్ప రాజునే మగధ సామ్రాజ్యాన్ని పాలించిన సామ్రాట్ అశోక మహారాజ్. సుమారు క్రీ.పూ. 268 నుండి క్రీ.పూ. 232 వరకు దాదాపుగా 36 సంవత్సరాల పాటు భారతదేశాన్ని అశోకుడు పాలించాడని పురావస్తు శిలాశాసన ఆధారాలు తెలుపుతున్నాయి. ప్రాచీన భారతదేశ స్వర్ణయుగం నుండి ఆధునిక సామాజిక విప్లవం వరకు భారతదేశ చరిత్రలో "చక్రవర్తుల చక్రవర్తి"గా వెలుగొందిన అశోక మహారాజు పాలన కేవలం రాజ్య విస్తరణకు పరిమితం కాలేదు. అనాదిగా వస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్య, గణతంత్రం అనే మానవీయ విలువలను రాజ్యాధికారంలో అమలు పరిచిన అరుదైన పాలకుడు ఆయన. గౌతమ బుద్ధుని అహింసా సిద్ధాంతాలను, జాంబవంతుని వంటి పూర్వీకుల ఆదర్శాలను పుణికిపుచ్చుకున్న అశోకుని పాలన నేటి ఆధునిక ప్రజాస్వామ్యానికి పునాది. అశోకుడు మౌర్య సామ్రాజ్యాన్ని పాలించాడు. మగధ (నేటి బీహార్) రాజధానిగా సాగిన ఆయన పరిపాలన అఖండ భారతావనిని ఏకం చేసింది. ఉత్తరాన: హిందూకుష్ పర్వతాలు (నేటి ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్). దక్షిణాన: నేటి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల వరకు (నెల్లూరు వరకు). తూర్పున: బ్రహ్మపుత్ర నది మరియు నేటి బంగ్లాదేశ్, ఒడిశా. పశ్చిమాన: బలూచిస్తాన్, అరేబియా సముద్ర తీరం. చండాశోకుడి నుండి ధర్మాశోకుడి వరకు అశోకుని జీవితం మూడు ప్రధాన దశలుగా కనిపిస్తుంది. మొదటి దశలో కామాశోకుడుగా: యువరాజుగా ఉన్నప్పుడు భోగభాగ్యాలకు, వ్యక్తిగత సుఖాలకు ప్రాధాన్యత ఇచ్చిన కాలం. రెండవ దశలో చండాశోకుడుగా: సింహాసనం కోసం తన సోదరులను ఎదిరించి, కళింగ యుద్ధంలో లక్షలాది మంది మరణానికి కారణమైన క్రూరమైన పాలకుడిగా. మూడవ దశలో ధర్మాశోకుడుగా: క్రీస్తు. పూర్వం 261 లో జరిగిన కళింగ యుద్ధ భూమిలో రక్తపాతాన్ని చూసి చలించిన అశోకుడు, బుద్ధుని శరణు వేడి బౌద్ధ గురువు ఐన ఉపగుప్తుడి సారధ్యంలో అహింసా మార్గాన్ని చేపట్టాడు. శాసనాల ద్వారా ప్రజలకు "ధమ్మం" (ధర్మం) బోధిస్తూ, పాలకుడు ప్రజలకు తండ్రి వంటి వాడని ప్రకటించి 'ధర్మాశోకుడు'గా మారాడు. అంతే కాకుండా అశోకుడు తన కుమారుడైన మహేంద్రుడిని కుమార్తె ఐన సంఘమిత్ర లని శ్రీలంక, ఇతర ఆసియా ఖండా దేశాలకి పంపించి బౌద్ధ ధర్మ విలువలని ప్రపంచ దేశాలకి వ్యాప్తి చేయించాడు. మనుషులందరూ స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో ధర్మబద్ధమైన జీవితాన్ని గడపాలని సందేశాన్ని తన సుపుత్రుల ద్వారా ప్రపంచానికి సత్యాన్ని చాటి చెప్పాడు. అశోకుడి ధర్మ పాలన గురించి తెలియజేసే అనేక శిలాశాసనాలు భారత దేశంలోనే కాకుండా అనేక ప్రపంచ దేశాల్లో నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. అశోకుడు వ్యాప్తి చేసిన బౌద్ధ ధర్మ విలువల కారణంగానే బుద్ధుడి విలువలు మార్గంలో పాలన కొనసాగిస్తున్న శ్రీలంక మయన్మార్ నేపాల్ భూటాన్ చైనా థాయిలాండ్ జపాన్ తదితర దేశాల్లో కుల మత వర్గ ప్రాంతా లింగ బేధాలు లేకుండా నైతిక విలువలతో మానవ విలువల కేంద్రంగా అభివృద్ధిని అద్భుతంగా సాధిస్తున్నాయి అంటే అందుకు ప్రధాన కారణం నాడు ప్రాచిన కాలంలో అశోకుడు వేసిన మూలాలే అని నేటి ఆధునిక ప్రపంచ చరిత్రకారులు, మేధావులు బలంగా విశ్వసిస్తున్నారు.



### బుద్ధుని విలువలు - సామాజిక మూలాలు..

గౌతమ బుద్ధుడు ప్రతిపాదించిన స్వేచ్ఛ, సమానత్వ భావనలు జంబుద్వీప పాలకుడైన ఆది జాంబవంతుని వంటి మహనీయుల ఆదర్శాల నుండి ప్రేరణ పొందాయని చరిత్రకారుల విశ్లేషణ. అణచివేత లేని సమాజం, ప్రాణి కోటిపై ప్రేమ, కుల మతాలకతీతమైన మానవత్వం అశోకుని పాలనలో అంతర్భాగమయ్యాయి. ఇవే విలువలు నేడు ప్రపంచ దేశాల రాజ్యాంగాలకు స్ఫూర్తినిచ్చాయి. నేటి ఆధునిక భారతంలో మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, కాన్షీరామ్ నుండి విశారదన్ మహారాజ్ వరకు అశోకుని కాలం నాటి ఆదర్శాలను ఆధునిక ప్రజాస్వామ్యానికి అనుగుణంగా డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి కేవలం పదాలు కావు, అవి ఒక జీవన విధానం. ఆధునిక భారతదేశం స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో గొప్పగా పరిడవిల్లాలని భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ సామ్రాట్ అశోక మహారాజ్ ఘన రాజ్య విలువలని భారత రాజ్యాంగంలో పొందుపరిచారు. అంతే కాకుండా భారతీయ జాతీయ జెండాలో అశోకుని ధర్మ చక్రం పొందుపరచడం, భారత రాజ్యా చిహ్నంగా అశోకుడి ధర్మ పాలన గురించి తెలిపే నాలుగు సింహాల దండకం ఉండడం వెనుక అంబేద్కర్ మహోన్నతమైన తాత్వికతకు నిదర్శనంగా గ్రహించాల్సిన చారిత్రిక సత్యం. ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావం: సామాజిక, రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక పరివర్తన కోసం అశోక చక్రవర్తి ధర్మ పాలనను స్ఫూర్తిగా తీసుకుని డా. విశారదన్ మహారాజ్ ధర్మ సమాజ్ పార్టీని స్థాపించారు.

తెలంగాణ వేదికగా సాగుతున్న ఈ సామాజిక రాజకీయం ఆర్థిక సాంస్కృతిక విప్లవం ద్వారా అశోక మహారాజు నాటి సుపరిపాలనను మళ్ళీ తీసుకురావడమే లక్ష్యం. "రాజ్యాధికారం ద్వారానే సామాజిక మార్పు సాధ్యం" అనే సూత్రంతో 90% ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలే కాకుండా, అగ్రకులాల్లోని ప్రజాస్వామ్యవాదులు కూడా విశారదన్ మహారాజ్ నాయకత్వంలో నడవాల్సిన చారిత్రక అవసరం ఉంది. కుల రహిత, మత రహిత, వర్గ రహిత సమ సమాజం ఏర్పడినప్పుడే ప్రతి పౌరుడికి రాజ్యంలో సమాన వాటా దక్కుతుంది అప్పుడు మాత్రమే భారత రాజ్యాంగం సంపూర్ణంగా అమలవుతుంది. ఇదే మనం సామ్రాట్ అశోకుడికి ఇచ్చే నిజమైన నివాళి. అశోకుని ధర్మ చక్రం మన జాతీయ జెండాపై వెలుగుతూనే ఉంది. కానీ ఆ చక్రం వెనుక ఉన్న ఆశయాలు ప్రతి ఇంటికి, ప్రతి ఓటుకు చేరాలి. విశారదన్ మహారాజ్ సారథ్యంలో అశోక ధర్మ పాలనను పునరావృతం చేయడం ద్వారానే భారతదేశం మళ్ళీ "విశ్వగురువు"గా ఎదగగలదు. అనేటి చారిత్రక సత్యాన్ని నేడు కులాలకు, మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా మేధావులు విద్యావంతులు సామాన్యులు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.

> “నేటి ఆధునిక భారతంలో మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, కాన్షీరామ్ నుండి విశారదన్ మహారాజ్ వరకు అశోకుని కాలం నాటి ఆదర్శాలను ఆధునిక ప్రజాస్వామ్యానికి అనుగుణంగా డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి కేవలం పదాలు కావు, అవి ఒక జీవన విధానం. ఆధునిక భారతదేశం స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో గొప్పగా పరిడవిల్లాలని భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ సామ్రాట్ అశోక మహారాజ్ ఘన రాజ్య విలువలని భారత రాజ్యాంగంలో పొందుపరిచారు. అంతే కాకుండా భారతీయ జాతీయ జెండాలో అశోకుని ధర్మ చక్రం పొందుపరచడం, భారత రాజ్యా చిహ్నంగా అశోకుడి ధర్మ పాలన గురించి తెలిపే నాలుగు సింహాల దండకం ఉండడం వెనుక అంబేద్కర్ మహోన్నతమైన తాత్వికతకు నిదర్శనంగా గ్రహించాల్సిన చారిత్రిక సత్యం.”

> “తెలంగాణ వేదికగా సాగుతున్న ఈ సామాజిక రాజకీయం ఆర్థిక సాంస్కృతిక విప్లవం ద్వారా అశోక మహారాజు నాటి సుపరిపాలనను మళ్ళీ తీసుకురావడమే లక్ష్యం. "రాజ్యాధికారం ద్వారానే సామాజిక మార్పు సాధ్యం" అనే సూత్రంతో 90% ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలే కాకుండా, అగ్రకులాల్లోని ప్రజాస్వామ్యవాదులు కూడా విశారదన్ మహారాజ్ నాయకత్వంలో నడవాల్సిన చారిత్రక అవసరం ఉంది. కుల రహిత, మత రహిత, వర్గ రహిత సమ సమాజం ఏర్పడినప్పుడే ప్రతి పౌరుడికి రాజ్యంలో సమాన వాటా దక్కుతుంది అప్పుడు మాత్రమే భారత రాజ్యాంగం సంపూర్ణంగా అమలవుతుంది. ఇదే మనం సామ్రాట్ అశోకుడికి ఇచ్చే నిజమైన నివాళి. అశోకుని ధర్మ చక్రం మన జాతీయ జెండాపై వెలుగుతూనే ఉంది. కానీ ఆ చక్రం వెనుక ఉన్న ఆశయాలు ప్రతి ఇంటికి, ప్రతి ఓటుకు చేరాలి. విశారదన్ మహారాజ్ సారథ్యంలో అశోక ధర్మ పాలనను పునరావృతం చేయడం ద్వారానే భారతదేశం మళ్ళీ 'విశ్వగురువు'గా ఎదగగలదు.”

– పుల్లెంల గణేష్
(సోషల్, పొలిటికల్ ఏనాలిస్ట్)
+91 9553041549

# రాష్ట్రాన్ని యూనిటీగా తీసుకొని కులగణన చేపట్టాలని కోరాం

**రిజర్వేషన్లపై పరిమితినీ ఎత్తివేయాలని మంత్రులకు విన్నవించాం**

**కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, రామ్మోనాయుడుల హామీ**

**మీడియాతో జాజుల శ్రీనివాస్ గౌడ్, కేసన శంకర్ రావుల వెల్లడి**

**కేంద్ర మంత్రులను కలిసిన ప్రతినిధుల బృందం**

**న్యూఢిల్లీ :** గత రెండు రోజులుగా దేశ రాజధాని హస్తినలో జాతీయ జనగణలో బీసీ కుటుంబాలను కూడా లెక్కించాలనే ప్రధాన డిమాండ్ తో ఆందోళన బాట పట్టిన బీసీ సంఘాలు, నేడు కేంద్ర మంత్రులతో బీసీ డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. అమలుపై బీసీ కుటుంబాలను లెక్కించాల్సిన అవశ్యకత కేంద్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ పై ఇరువూరు కేంద్ర మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. బిసి సంఘాలు, కేంద్ర మంత్రుల భేటీలో జరిగిన చర్చలను తెలంగాణ/ఆంధ్ర భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్ రావుల ఆధ్వర్యంలోని బీసీ ప్రతినిధుల బృందం బుధవారం ఢిల్లీలోని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి, కేంద్ర పౌర విమానాయన శాఖామంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌లను కలిశారు.

ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. తాము దేశవ్యాప్తంగా కొన్ని దశాబ్దాలుగా చేసిన పోరాటాల ఫలితంగా, కేంద్ర ప్రభుత్వం ఈసారీ జరిగే జాతీయ జనగణలో సమగ్ర కులగణన చేపడుతామని నిర్ణయించడం అభినందనీయమన్నారు. ఇదే సమయంలో రెండు దపాలుగా జరుగుతున్న జనగణనలో మొదటి దపా జరిగే కుటుంబాల లెక్కింపులో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలను లెక్కిస్తు, బీసీ కుటుంబాలను మాత్రం లెక్కించడం లేదని కేంద్ర మంత్రుల దృష్టికి ఆయన తీసుకెళ్లారు బీసీ కుటుంబాలను కూడా లెక్కిస్తేనే భవిష్యత్తులో బీసీ సమగ్ర కులగణన డేటా సంపూర్ణంగా మొదటిసారిగా అధికారికంగా అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. ఏప్రిల్ ఒకటి, 2026 రోజున ప్రారంభమయ్యే కుటుంబాల లెక్కింపు కోసం జరిగే 33 కాలంలో తోపాటు 34వ కాలంగా ఓబీసీ కుటుంబాలను కూడా చేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకర్రావు మాట్లాడుతూ దేశంలో నేటి వరకు బీసీ కులగనన అందుబాటులో లేకపోవడం మూలంగా బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగంలో రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం దక్కలేదని, భవిష్యత్తులోనైనా ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ లకు జనాభాష ప్రకారం వాటా దక్కినట్లుగానే, బీసీలకు కూడా చట్టబద్ధంగా అమలు జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదితో మాట్లాడి బీసీలకు న్యాయం జరిగేలా కేంద్ర మంత్రులుగా కృషి చేయాలని శంకర్రావు కేంద్ర మంత్రులను కోరారు.

కేంద్ర మంత్రులను కలిసిన ప్రతినిధి బృందంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు గుజ్జ కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రమ్‌గౌడ్, కనకాల శ్యామ్, బి.మణి మంజరి, పిట్టల శ్రీధర్, రావులకోల్ నరేష్, ఉదయ నేత, గొడుగు మహేష్ యాదవ్, ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, శివకుమార్, సంసాని శ్రీనివాస రావు, కిరణ్, సంధ్యారాణి, వేణు, కొప్పుల చందు, నాగరాజుగౌడ్, త్రిలోక్ సింగ్, శివమ్మ, విజయ లక్ష్మి, రేణుక, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**కాప్రా సర్కిల్‌లో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా**

**ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లపై ఆకస్మిక తనిఖీలు**

**గోల్కొండ టైమ్స్, ఉప్పల్ :**

ఉప్పల్ జోన్ పరిధిలోని కాప్రా సర్కిల్‌లో భవనాల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ మంజూరు ప్రక్రియపై ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా స్వయంగా స్థల పరిశీలనలు నిర్వహించారు. ఈ తనిఖీలలో టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. భవనాల నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉన్నదా, అనుమతుల ప్రకారం నిర్మాణం పూర్తయ్యిందా అనే అంశాలను అధికారులు పరిశీలించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ మంజూరు ప్రక్రియలో పారదర్శకతను కల్పించడం, చట్టపరమైన నిబంధనలు కచ్చితంగా పాటించబడుతున్నాయా అన్నదానిపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా అధికారులు, నిర్మాణదారులు, యజమానులు అన్ని నియమాలు పాటించి, అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని రాధిక గుప్తా హెచ్చరించారు. ఈ తనిఖీలు నగర అభివృద్ధి పనుల్లో పారదర్శకత పెంపు, అక్రమ నిర్మాణాల నియంత్రణకు దోహదపడతాయని అధికారులు తెలిపారు.

# నేత కార్మికులను ఆదుకోండి

**ఆర్థిక శాఖ మంత్రి భట్టికి కేటీఆర్ విజ్ఞప్తి**

**రూ.38 కోట్ల విద్యుత్ భారం, సర్ ఛార్జీలను మాఫీ చేయండి**

**నిరంతర విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడాలి**

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను కుదిపేస్తున్న ఆర్థిక కష్టాల నుంచి నేతన్నలను గట్టెక్కించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తోన్న సిరిసిల్ల నియోజకవర్గంలోని పవర్ లూమ్ పరిశ్రమపై పడుతున్న విద్యుత్ భారాలను తొలగించాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఆయన భట్టి విక్రమార్కను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అందులో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న సుమారు రూ.38 కోట్ల విద్యుత్ భారంతో పాటు, పేరుకుపోయిన బ్యాక్ బిల్లింగ్, సర్‌ఛార్జలను తక్షణమే మాఫీ చేయాలని కోరారు. గతంలో ఉన్న విధంగానే పరిశ్రమకు నిరంతర విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పాత బకాయిలతో సంబంధం లేకుండా నేతన్నలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమ సంక్షోభంలో ఉండటంతో కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టే ప్రమాదం ఉందని, వారికి తక్షణమే ఆర్థిక వెసులుబాటు కల్పించి భరోసా ఇవ్వాలని డిప్యూటీ సీఎంను కోరారు. సిరిసిల్ల నేతన్నల సమస్యలను కేటీఆర్ వివరించగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. విద్యుత్ బకాయిల అంశాన్ని పరిశీలించి, కార్మికులకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

# అక్రమ కట్టడాలకు అడ్డుకట్టేది..?

**ఘట్‌కేసర్ సర్కిల్‌లో అరికట్టలేకపోతున్న అధికారులు**

**అధికారుల పర్యవేక్షణ ఉన్నా కొనసాగుతున్న నిర్మాణాలు**

**నాయకుల ఒత్తిళ్లా ? లేదా మామూళ్ల ప్రభావమా?**

**గోల్కొండ టైమ్స్, ఉప్పల్ :**

మల్కాజిగిరి మున్సిపల్ కమిషనరేట్ పరిధిలోని ఘట్‌కేసర్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ ఉన్నప్పటికీ, నియంత్రణలోకి తీసుకురాలేకపోతుండదం స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రణాళికా నిబంధనలు పట్టించుకోకుండా అనుమతి లేని నిర్మాణాలు, అలాగే అనుమతి ఒకలా నిర్మాణాలు మరోలా చేపడుతున్న ఘటనలు విస్తరిస్తున్నాయి. యమ్నంపేటలో ఓ కమర్షియల్ భారీ షేడ్ తో పాటు గ్రౌండ్ ప్లస్ ఫోర్, ఫైవ్ నిర్మాణాలు సాగుతున్నాయి. జోడిమెట్ల తాజా టిఫిన్ సెంటర్ సమీరంలో భారీ షేడ్, అన్నోజిగూడ డిమార్ట్ వెనుక భాగంలో షెడ్ నిర్మాణం, ఏదులాబాద్ ప్రాంతంలో షెడ్ నిర్మాణాలు చేపడుతున్నారు.

ఇదే సర్కిల్‌లోని అనేక ప్రాంతాలలో అనుమతి లేని నిర్మాణాలు చెపడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల నోటీసులు ఇచ్చినా, వాటి అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నా, ప్రాక్టికల్‌గా మార్పు కనిపించడం లేదు. రాజకీయ ప్రభావం, అంతర్గత లోపాలు కారణంగా చర్యలు ఆలస్యం అవుతున్నాయి" అని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ఎలా చెపితే ఆ విధంగానే అధికారులు నడుచుకోవడం, అలాగే డబ్బుకు లొంగుతున్నారు అని విమర్శలు వినిపిస్తున్నాయి. దానికి నిదర్శనం అధికారుల దృష్టికి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు, అనుమతి లేని నిర్మాణాలు చేపడుతున్నారనే సమాచారం ఉన్నా చర్యలు చేపట్టక పోవడం విమర్శలకు బలం చేకూరుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, అక్రమ నిర్మాణాలను పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భవిష్యత్తులో నూతనంగా ఏర్పడిన మల్కాజిగిరి నగర పాలక సంస్థ, ఘట్ కేసర్ సర్కిల్ అభివృద్ధి, మౌలిక వసతులపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. దీనిపై ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ప్రత్యేక దృష్టి సారించి, అక్రమ నిర్మాణాలను నిర్మూలించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# చౌటుప్పల్‌ను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

**నియోజకవర్గ సాధన సమితి నాయకులు**

**గోల్కొండ టైమ్స్, చౌటుప్పల్ :**

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటు చేస్తే చౌటుప్పల్‌ని కూడా అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని చౌటుప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి నాయకులు కోరారు. బుధవారం చౌటుప్పల్ ఆర్డీఓకి చౌటుప్పల్ నియోజకవర్గ సాధన సమితి నాయకులు చౌటుప్పల్ ని అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం, దాదాపు 7 మండలాల ప్రజలు విద్యా, వైద్యం, ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం ఈ చౌటుప్పల్ పైన ఆధారపడి నిత్యం వేల సంఖ్యలో ఇక్కడికి రాకపోకలు నిర్వహిస్తుంటారు.

చౌటుప్పల్ అన్ని రంగాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుండడం వల్ల వేల సంఖ్యలో ప్రజలు ఇక్కడ నివసిస్తుండడంతో ఇది అన్ని రకాలుగా అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అర్హత ఉన్నది. కావున చౌటుప్పల్, నారాయణపూర్, గట్టుప్పల్, చిట్యాల, రామన్నపేట, వలిగొండ, పోచంపల్లి మండలాలను కలిపి చౌటుప్పల్‌ని కేంద్రంగా చేసుకుని చౌటుప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కట్టెల లింగస్వామి, బర్రె రాజు పెరియార్, బోయ కుమార్, దాసరి ప్రకాష్, పంది రాకేష్, చేకూరి బాబు, నేరడి మహేష్, కట్టెల ప్రకాష్, సిరిపంగి చందు, చిత్రాల హరిప్రసాద్, పగిళ్ళ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన కొరతపై వదంతులు

**అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరిక**

**గోల్కొండ టైమ్స్, గద్వాల:**

జోగులాంబ గద్వాల జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వార్తలు పూర్తిగా అసత్య మని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న వదంతుల వల్ల ప్రజలు భయాందోళనలకు గురై పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు చేరుకుంటున్నారని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతోందని స్పష్టం చేశారు. నిర్ధారించని సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించ వద్దని విజ్ఞప్తి చేశారు. వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజల్లో భయాందోళనలు సృష్టించే చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

**క్లీన్ చిట్ ఇచ్చిన అసెంబ్లీ స్పీకర్ కూ నోటీసులు**

**కౌంటర్ దాఖలు చేయాలని ఏడుగురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు**

**విచారణ వచ్చే నెల 16కు వాయిదా**

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తోన్న ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు వ్యవహారం కొత్త మలుపు తీసుకున్నది. పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు రాష్ట్ర హైకోర్టు నోటీసులు ఇచ్చింది.. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ సైతం హైకోర్టు నోటీసులు జారీ చేసింది.. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల స్పీకర్ ఇచ్చిన తీర్పు పై బీఆర్ఎస్ హైకోర్టులో సవాల్ చేసింది. దానం నాగేందర్, అరికేపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం, బండ్ల కృష్ణమహన్‌రెడ్డి, తెల్లం వెంకట్రావులపై పిటిషన్ దాఖలైంది.. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఏడుగురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణతో కౌంటర్ దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. విచాkణ వచ్చే నెల 16కు వాయిదా వేసింది. మరోవైపు.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ఇటీవల హైకోర్టు నోటీసులు ఇచ్చింది. బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టింది. దానం పార్టీ మారిన వ్యవహారంపై స్పీకర్ తీర్పును కొట్టేయాలని పిటిషన్‌లో ఏలేటి కోరారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం.. కాంగ్రెస్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇతర పార్టీ నుంచి నామినేషన్ వేసిన రోజు నుంచే అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. కర్ణాటక, బిహార్‌లో ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఆయన ప్రస్తావించారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్‌తో పాటు అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా పార్టీ ఫిరాయింపుల కేసులో హైకోర్టు జోక్యం చేసుకోవడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. స్పీకర్ కార్యాలయం నుంచి వచ్చే స్పందన, ఎమ్మెల్యేలు ఇచ్చే కౌంటర్ అఫిడవిట్లపై ఈ కేసు భవిష్యత్తు ఆధారపడి ఉన్నట్లు తెలుస్తుంది. న్యాయస్థానం ఈ సంచలన కేసు తదుపరి విచారణను వచ్చే నెల 16 కు వాయిదా వేయడంతో, అప్పటి వరకు ఈ ఉత్కంఠ కొనసాగనుంది. ఇదిలా ఉంటే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా ఎమ్మెల్యే దానం నాగేందర్ కు, స్పీకర్ కు కోర్టు నోటీసులు ఇచ్చింది.